క్లుప్తంగా

నేటినుంచి చింతలగట్టు సమ్మక్కసారలమ్మ జాతర

గూడూరు: మండలంలో పేరుగాంచిన దామర వంచ సమీప జాతీయ రహదారి పక్కన చింత లగట్టు ఒట్టివాగు ఒడ్డున వెలసిన శ్రీశ్రీ సమ్మక్క సారలమ్మ మినీ జాతరకు ఏర్పాట్లు చేస్తున్నారు. నేటి (బుధవారం) నుంచి నాలుగు రోజుల పాటు జాతర నిర్వహణకు జాతర కమిటీ ప్రతినిధులు, పూజారులు సిద్ధ మయ్యారు. బుధవారం ఉదయం అమ్మవార్ల గద్దెల ప్రదేశం శుద్ధితో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. 10గంటలకు గ్రామ ద్వార స్తంభాలు ప్రతిష్ఠిస్తారు. 2వ తేదీ అమ్మ వార్ల గద్దెల వద్ద రహస్య పూజలతో పసుపు, కుంకుమ, అడవి పూలతో అలంకరిస్తారు. 3వ తేదీ భక్తులు మొక్కులు చెల్లించుట. 4న పూజా కార్యక్రమాలతో ముగుస్తుంది.

టెన్నికాయిట్‌లో కాంస్య పతకం



మహబూబాబాద్ అర్బన్: జనవరి 21నుంచి 25 వరకు విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలో జరిగిన సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీల్లో ఈదులపూసపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి బి.హారిక పాల్గొని మిక్స్‌డ్ డబుల్‌లో కాంస్య పతకం సాధించినట్లు హెచ్‌ఎం చంద్రమౌళి, పీఈటీ వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం విద్యార్థిని సత్కరించారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు శ్రీనివాస్, స్వరూపరాణి, పీటర్ ప్రవీణ్, రాంమోహన్‌రావు, ఉప్పలయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా యాకాంబ్రం



నెల్లికుదురు: బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా మండలం లోని మునిగలవీడు గ్రామానికి చెందిన దుస్స యాకాంబ్రంను మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ప్రకటించారు.

సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించాలి




తొర్రూరు: సెల్‌ఫోన్ అతి వినియోగంతో అన ర్థాలున్నాయని, వినియోగం తగ్గించాలని సీఐ సత్యనారాయణ అన్నారు. మంగళవారం మం డలంలోని హరిపిరాల ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సెల్‌ఫోన్ వినియోగంపై విద్యార్థులకు అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు హెలెన్, ఎస్సై లిం గారెడ్డి, హెచ్‌ఎం మిట్టకోల రవి తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌కు భవనాన్ని నిర్మించాలి



కురవి: మండల కేంద్రంలో ఎస్సీ బాలికలకు హాస్టల్‌కు నూతన భవనాన్ని నిర్మించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గంధసిరి జ్యోతిబసు, కొలిపాక వీరేందర్, మౌలానా, శశి, కుమార్, మహేష్ పాల్గొన్నారు.

జాతీయ పురస్కారం అందజేత



మహబూబాబాద్ రూరల్: మండలంలోని మాధవాపురం గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ గుండోజు నాగార్జునాచార్యులు జాతీయ పుర స్కారాన్ని అందుకున్నాడు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో సోమవారం యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ ర్యంలోవాస్తు జ్యోతిష్యం, పురోహిత రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న నాగార్జునాచార్యు లుకు కీర్తి కళా ప్రపూర్ణ జాతీయ గౌరవ పురస్కారాన్ని అందజేసి సత్కరించారు.

సీసీ రోడ్డు నిర్మించాలి

మహబూబాబాద్ రూరల్: మండలంలోని దామ్యతండా గ్రామ పంచాయతీ పరిధిలో గల తోకబోడు తండాకు వెంటనే సీసీ రోడ్డు నిర్మిం చాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి బానోత్ లింగ్యానాయక్ మంగళవారం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకన్న, లక్ష్మణ్, సుమన్, నందు, అశోక్ పాల్గొన్నారు.

వేడుకలు విజయవంతం చేయాలి

● నేటినుంచి బొడ్రాయి వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలో నేటి నుంచి 5వ తేదీ వరకు జరగనున్న బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన పండుగను ప్రజలందరూ విజయవం తం చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగ ణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడారు. గ్రామ దేవత బొడ్రాయి పండుగ వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం 8 గంటలకు జరగనున్న శోభాయాత్రకు మహిళలు మంగళహారతులతో హాజరు కావాలని కోరారు. 2వ తేదీన పాతబొడ్రా యిని తీస్తారని, 3వ తేదీన జలాభిషేకం, యాగశాల వద్ద యజ్ఞ కార్యక్రమాలు, కుంకుమపూజ కార్యక్ర మాలు ఉంటాయన్నారు. 4వ తేదీన మహాఅన్న దానం ఏర్పాటు చేశారన్నారు. 5వ తేదీ తెల్లవారు జామున 4.49 గంటలకు బొడ్రాయి పునఃప్ర తిష్ఠాపన వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం బలిముద్ద వేస్తారని, ఆసమయంలో అష్ట దిగ్బంధనం చేయటం జరుగుతుందని, గ్రామ పొలిమేరల వద్ద రాకపోకలు నిలిపివేస్తారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మహబూబాబాద్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఆర్పీలు ఎమ్మెల్యేకు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్పీలు మాట్లాడుతూ .. తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్పీల సంక్షేమ సంఘం నుంచి ఆర్పీలకు స్త్రీనిధి నుంచి గౌరవ వేతనాలు ఇవ్వాలనే నిబంధన తొలగించి ప్రభుత్వ పరంగా ఇప్పించేలా కృషి చేయాలని విన తిలో పేర్కొన్నామన్నారు. పెరిగిన ధరలకు అనుగు ణంగా కనీసం వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

నెహ్రూసెంటర్: జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందించాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సూచించారు. జిల్లా ఆస్పత్రిలో పని చేస్తున్న తెలంగాణ మెడికల్, హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన క్యాలెండర్‌ను మంగళవారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీతామ హాలక్ష్మీ, మున్సిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ సూపరింటెం డెంట్ డాక్టర్ వెంకట్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్య లు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, సంఘం అనుబంధ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సరోజ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కు వినతిపత్రం అందచేశారు. అసెంబ్లీ సమా వేశాలలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై మాట్లాడాలని వినతిలో పేర్కొన్నట్లు తెలిపారు. స్నేహబిందు, సంధ్య, మల్లికాంబ పాల్గొన్నారు.

జాతరపై ఎమ్మెల్యే సమీక్ష



కురవి: జాతర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఆర్డీఓ, తదితరులు

కురవి: సమన్వయంతో అందరు కలిసి కట్టుగా ఉం డి భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగే జాతరను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ సూచించారు. మంగళవారం మహ బూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య అధ్యక్షతన ఫిబ్ర వరి 18వ తేదీన జరగబోయే జాతరపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రొటోకాల్ ప్రకారం జాతర సమీక్షకు ప్రజాప్రతినిధులను పిలవకపోవడంపై ఈఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జాతర పోస్టర్లను ఆవిష్కరించారు. తొలుత వీరభద్రస్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్యనారాయణ, చైర్మన్ బాదావత్ రాము నాయక్, సర్పంచ్ నూతక్కి పద్మ, ఎంపీటీసీ చిన్నం భాస్కర్, ఎంపీపీ గుగులోత్ పద్మావతి, ఎంపీడీఓ సరస్వతీ, తహసీల్దార్ ఇమ్మానియేల్, చైర్మన్‌లు తోటలాలయ్య, దొడ్డగోవర్ధన్‌రెడ్డి, బెడద వీరన్న, బజ్జూరి పిచ్చిరెడ్డి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

గౌరవవేతనం ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి

చిన్నగూడూరు: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లో(సెర్ప్) పనిచేస్తున్న వీఓఏలకు గౌరవ వేతనం కల్పించాలని వీఓఏల రాష్ట్ర యూనియన్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే రెడ్యానాయ క్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి మాట్లాడుతూ.. శ్రమను గుర్తించి మాకు ఇచ్చే రూ.3900 లు గౌరవ వేతనంతో మరో రూ.11వేలు అదనముగా కలిపి రూ.15 వేలు కల్పిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సుభద్ర, జిల్లా, మండల బాధ్యులు గునిగంటి రమే ష్, రాంపెల్లి వెంకన్న, రమేష్, సుభద్ర, చంద్రకళ, నిరంజన్, వెంకన్న తదితరులు ఉన్నారు.

ఐక్యంగా ఉద్యమిస్తేనే సమస్యల పరిష్కారం



డైరీ ఆవిష్కరిస్తున్న హుస్సేన్, వెంకట్‌రెడ్డి, సీఐ, ఎస్సై, తదితరులు

మహబూబాబాద్: ఫొటోగ్రాఫర్‌లు ఐక్యంగా ఉద్య మిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హుస్సేన్, సంఘం వ్యవస్థాపక అధ్య క్షుడు వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మినీ నం దన గార్డెన్‌లో మంగళవారం అసోసియేషన్ జిల్లా కమిటీ-2023 డైరీని సీఐ సతీష్, ఎస్సై దీపిక తోపాటు అసోసియేషన్ నాయకులు ఆవిష్కరిం చారు. అనంతరం కుటుంబ భరోసా నిధి నుంచి ఒక కుటుంబానికి రూ.1,40,000 చెక్కును అందచే శారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు మాధురి, నీలం రమేష్, నాగేంద్రాచారి, సూరిబాబు, బాలచందర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు' శిబిరం



పెద్దవంగర: పోచంపల్లిలో కంటివెలుగు ప్రారంభిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి

పెద్దవంగర: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు పథకం ఆదర్శంగా నిలుస్తుందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. మంగళవారం మండ లంలోని పోచంపల్లి గ్రామంలోని హెల్త్ సబ్ సెం టర్‌లో కంటి వెలుగు-2 కార్యక్రమాన్ని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మతో కలసి ప్రారంభించారు. అనంతరం గంట్లకుంట గ్రామంలోని మనఊరు-మనబడి పనులను పరిశీలించారు. గ్రామానికి చెందిన కొమురయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 37వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎండీ ఖుర్షీద్, ఎంపీడీఓ వేణు గోపాల్ రెడ్డి, సర్పంచ్‌లు సుదగాని యాదలక్ష్మీ మనోహర్, చింతల భాస్కర్, ఎంపీటీసీ బానోతు విజయ సోమన్న, తదితరులు పాల్గొన్నారు,

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో మంగళవారం కంటి వెలుగు శిబిరం కొన సాగింది. సందర్భంగా వైద్యాధికారి ప్రవీణ్ మాట్లా డారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ కరుణాకర్, సిబ్బంది నర్సుబాయి, వనిత, జ్యోతి, తదితరులు ఉన్నారు.

పోలీస్ కళాజాతా

నెల్లికుదురు: తాగుడుకు బానిసలై మూఢనమ్మ కాలను నమ్మి కేసుల పాలై కుటుంబాలను రోడ్డున పడేయకుండా ప్రతి ఒక్కరూ ఒక్కక్షణం ఆలోచన చేయాలని ఎస్సై పత్తిపాక జితేందర్ ప్రజలను కోరారు. ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామంలో సోమవారం రాత్రి పోలీస్ కళాజాతా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి, తొర్రూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్, ఏఎస్సై యాకయ్య పాల్గొన్నారు.

రైలునుంచి జారిపడి తీవ్రగాయాలు

గార్ల: గుర్తుతెలియని రైలు నుంచి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి జారిపడి తలకు తీవ్రగాయాలైన ఘటన మంగళవారం బుద్ధారం రైల్వేగేటు సమీపంలో చోటుచేసుకుంది. డోర్నకల్ రైల్వే ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. గార్ల మండ లం బుద్దారం రైల్వేగేటు సమీపంలో డౌన్ లైన్‌లో గుర్తుతెలియని రైలు నుంచి సుమారు 50 సంవత్స రాల వయస్సు గల వ్యక్తి జారిపడ్డాడు. తలకు బల మైన గాయం కావడంతో వరంగల్ ఎంజీఎంకు తర లించారు. క్షతగాత్రుడు చామనచాయ రంగు, నల్లగడల చొక్కా, బ్లూ ప్యాంటు ధరించి ఉన్నాడని ఎస్సై తెలిపాడు.

అవకతవకలు లేకుండా చూడాలి

దంతాలపల్లి: బదిలీలు పదోన్నతుల సీనియార్టీ లిస్టులో అవకతవకలు లేకుండా చూడాలని పీఆర్ టీయూ మండలశాఖ అధ్యక్షుడు రాగిరి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మాట్లాడుతూ.. బదిలీ, పదోన్నతులు తయారు చేసే సీనియార్టీ లిస్టును జాగ్రత్తగా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏమాత్రం నిర్ల క్ష్యం చేసిన అర్హత కలిగిన ఉపాధ్యాయులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా నుం చి మన జిల్లాలో కలిపిన మూడు మండలాల ఉపా ధ్యాయుల సీనియార్టీ కచ్చితంగా లెక్కించాలన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఎన్నిక

గూడూరు: మండల కేంద్రంలో మంగళవారం అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్‌ను ఎన్నుకు న్నారు. గౌరవ అధ్యక్షుడిగా జెడ్పీ కోఆప్షన్ ఎండి. ఖాసీం, అధ్యక్షుడిగా భూక్య బాలూనాయక్, ఉపా ధ్యక్షుడిగా బానోతు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పెనుక ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వాంకు డోతు గోపీనాథ్, కోశాధికారిగా బత్తుల శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శిగా లక్ష్మయ్యను మరో ఆరుగురిని సలహాదారులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా క్రీడాకారులకు గుర్తింపు ఇవ్వాలి



అధికారికి వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

మహబూబాబాద్ అర్బన్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో మానుకోట జిల్లా క్రీడాకారులకు గుర్తింపు, అవకాశం కల్పించాలని జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. అజయ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఉన్న జిల్లా క్రీడలశాఖ అధికారి బి. అనిల్‌కు వినతిపత్రం మంగళవారం అందజే శారు. అజయ్ మాట్లాడుతూ.. అన్ని క్రీడల్లో కొత్త జిల్లాలకు గుర్తింపు ఇచ్చి కమిటీలను ప్రకటించాల న్నారు. క్రీడల నిర్వహణ కోసం ఓపెన్ స్టేడియం, ఇండోర్ స్టేడియం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయా లన్నారు. కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ సభ్యులు మెతుకు కుమార్, తోట వినయ్ కుమార్, పెరుగు కుమార్, నవీన్, వికాస్ పాల్గొన్నారు.

ఇంగ్లిష్‌లో పట్టు సాధించాలి



గెలుపొందిన విద్యార్థినులు

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలలో విద్యానుఅభ్యసించే విద్యార్థులు ఇంగ్లిష్‌లో పట్టు సాధించాలని ఎల్టా సంఘ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి తడకమల్ల బ్రహ్మం, బయగాని రామో హన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఎల్టా అసోసియేషన్ ఆధ్వర్యంలో మం గళవారం విద్యార్థులకు జిల్లా స్థాయి స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ ఇంగ్లిష్ పోటీ పరీక్షలు నిర్వహించారు. స్టోరీ టెల్లింగ్ విభాగంలో ప్రథమ బహుమతి ఏ.స జని, ద్వితీయ సీహెచ్ శ్రావణి, స్పెల్ విజార్డ్ విభాగంలో ఆర్.కృష్ణవేణి, ద్వితీయ బహుమతి ఎన్.స్వరూప ప్రతిభ చాటారు. వారికి బహుమతు లను, సర్టిఫికెట్లును అందజేశారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు సైదుల్ రెడ్డి, సహా అధ్యక్షుడు శ్యామలదేవి, సంఘం బాధ్యుడు సత్యనారాయణ, ఎల్టా కన్వీనర్లు, కోకన్వీనర్లు పాల్గొన్నారు.

పెంచిన చార్జీలను ఉపసంహరించుకోవాలి



కేసముద్రం: అధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు



గూడూరు: ఆందోళన నిర్వహిస్తున్న ప్రజాపంథా నాయకులు

కేసముద్రం: పెంచిన విద్యుత్ ఏసీడీ చార్జీలను వెం టనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎంఎల్)ప్ర జాపంథా సబ్ డివిజన్ కార్యదర్శి కన్నంతరెడ్డి భాస్కర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండ లంలోని సబ్‌స్టేషన్‌తండా జీపీలో గల సబ్‌స్టేషన్ ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఏడీఈ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి కందాల రంగన్న, ఎల్లయ్య, మల్లేశం, మౌలాన, సుందర్, జానీ, నాగన్న, రాము పాల్గొన్నారు.

బయ్యారం: అదనపు చార్జీలను విరమించు కోవాలని కోరుతూ బయ్యారంలో ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పార్టీ మం డల కార్యదర్శి బిల్లకంటి సూర్యం, నాయకులు సత్యం, యాకయ్య, భద్రయ్య, పూర్ణ, క్రిష్ణ, గుట్టయ్య, పాల్గొన్నారు.

దంతాలపల్లి: రాష్ట్ర విద్యుత్ మండలి లోటు భర్తీ చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రజలపై అదనపు భారం మోపటం అక్రమమని సీపీఐ ఎంఎల్ తొర్రూరు సబ్‌డివిజన్ కార్యదర్శి ముంజపల్లి వీరన్న అన్నారు. దంతాలపల్లి విద్యుత్ ఉపకేంద్రం వద్ద ధర్నా నిర్వ హించారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర రెడ్డి, రాములు, వెంకన్న, యుగేందర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు: సామాన్యులపై అదనపు విద్యుత్ చార్జీల భారం మోపడం దారుణమని ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కార్య క్రమంలో నాయకులు వెంకన్న, భీమా, నర్సయ్య పాల్గొన్నారు.

నెల్లికుదురు: ఏసీడీ విద్యుత్ చార్జీలను పెంచి నిరుపే దల నడ్డి విరుస్తున్నదని సీపీఐ (ఎంఎల్) ప్రజాపం థా నాయకుడు బండపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ మేరకు స్థానిక సబ్ స్టేషన్ ముందు మంగళవారం ధర్నా నిర్వహించి ఏఈకి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పాపా రావు, అనిల్, ప్రశాంత్, మురళి పాల్గొన్నారు.

గంగారం: రాష్ట్ర విద్యుత్ మండలి లోటు భర్తీ చేసు కోవాలనే పేరుతో ప్రజలపై అదనపు చార్జీల భారం మోపటం సరికాదని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా గంగారం, కొత్తగూడ మండలాల కార్యదర్శి పూణెం ప్రభాకర్ అన్నారు. గంగారంలోని సబ్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటయ్య, మల్లయ్య, సురేష్, భిక్షం, సమ్మయ్య, వెంకన్న పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

డబుల్ బెడ్రూంలు ఇవ్వాలి

మహబూబాబాద్ అర్బన్: డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యా లయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని 250 డబుల్ బెడ్రూంలు కట్టి ఇంత వరకు ప్రజలకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకు లు ఉపేందర్, లక్ష్మణ్, నాగరాజ్, వీరస్వామి, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేతనం రూ.26వేలు అందించాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లా వ్యాప్తం మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేత నాలు నెలకు రూ.26వేల అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని మిషన్ భగీరథ కార్యా లయంలో సూపరింటెండెంట్ ఆబీద్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం వినతిప త్రం అందజేశారు. కార్యక్రమంలో వీరేందర్, షేక్ సైదులు, రఘు, ప్రతాప్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గార్ల: పోలీస్‌స్టేషన్‌లో కేసులు ఉన్న వ్యక్తులు మహ బూబాబాద్ కోర్టులో నేటి నుంచి ఫిబ్రవరి 11వ తేదీ వరకు కొనసాగే లోక్ అదాలత్‌లో ఇరువర్గాలు రాజీ పడి కేసులు కొట్టేస్తారని ఎస్సై బానోత్ వెంకన్న మంగళవారం తెలిపారు.

పేద బిడ్డల విద్యకు చేయూతనివ్వాలి

తొర్రూరు: పేద బిడ్డల విద్యకు చేయూతనివ్వాలని ఎస్సై గండ్రాతి సతీష్ అన్నారు. మంగళవారం మండలంలోని మాటేడు ఉన్నత పాఠశాలలో మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కాసోజు సాయి నాథ్, ప్రతినిధులు పయ్యావుల ప్రవీణ్‌యాదవ్, మహంకాళి సురేందర్, చరణ్ పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో దుక్కిటెద్దు మృతి

నర్సింహులపేట: విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దు మృ తి చెందిన సంఘటన మండలంలోని జయపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. బాధి తుడు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింహుల పేట మండలం జయపురం గ్రామానికి చెందిన చుక్క యాకయ్య దుక్కిటెద్దు నీరు తాగేందుకు గ్రామ శివారులోని ఆకేరు వాగు వద్దకు వెళ్లగా అప్ప టికే తెగిపడిన కరెంట్ సర్వీస్ తీగకు కాలు తగలడం తో షాక్ గురై వెంటనే మృతి చెందింది. రూ.80వేల నష్టం వాటిల్లిందని బాధితుడు విలపించాడు.

క్రీడా పోటీలు ప్రారంభం

గార్ల: క్రీడలతో యువకుల్లో దేహదారుఢ్యం పెం పొందుతుందని ఎస్సై బానోత్ వెంకన్న అన్నారు. మండలంలోని ముల్కనూరు పంచాయతీ గుం పెళ్లగూడెం గ్రామంలో మినీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లా డారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు నాగమణి, నిర్వాహకులు రంజిత్, జానీ, రామకృష్ణ, సాగర్‌బాబు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం



నెహ్రూసెంటర్: సమాజం లో ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిన మహానేత అం బేడ్కర్ అని సీనియర్ జర్న లిస్టు మట్టూరి నాగేశ్వర్ రావు అన్నారు. జిల్లా కేం ద్రంలోని అంబేడ్కర్ విగ్ర హానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.

పంటను ధ్వంసం చేసిన పందులు



కేసముద్రం: మండల కేంద్రంలోని శివారు బ్రహ్మం గారి తండాలో ఓ రైతుకు చెందిన మొక్కజొన్న పం టను మంగళవారం పందులు సుమారు అరెకరం పంటను ధ్వంసం చేశాయి. నష్టం వాటిల్లిందం టూ బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

బోర్డుల తొలగింపు

డోర్నకల్: స్థానిక ప్రధాన వీధులలో తమ దుకాణాల ముందు రోడ్లపై ఏర్పాటు చేసిన బోర్డు లను మున్సిపాలిటీ సిబ్బంది తొలగించారు. వ్యాపారులు ఇష్టారాజ్యంగా రోడ్లపై ఏర్పాటు చేసిన బోర్డులపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో మున్సిపాలిటీ కమిషనర్ ఆదేశాల మేరకు టీపీఎస్ రమేష్, జూనియర్ అసిస్టెంట్లు మహేష్, కొమ రయ్య బోర్డులను తొలగించారు.

నేటినుంచి బోధన బహిష్కరణ

మరిపెడ రూరల్: ప్రస్తుత షెడ్యూల్ నందు పదోన్నతులు ఇవ్వనందుకు నిరసనగా పండిత జేఏసి పిలుపు మేరకు నేటినుంచి 9,10 తరగతు లకు బోధన నిలిపివేస్తూ మండలంలోని చిల్లంచర్ల ఉన్నత పాఠశాలలోని హెచ్‌ఎంకు భాషా పండితు లు హరిశంకర్ (హిందీ), సంతోష్‌కుమార్ (తె లుగు) మంగళవారం వినతిపత్రం అందజేశారు.

కుష్ఠు వ్యాధి నివారణకు కృషి

కురవి: కుష్ఠువ్యాధి నివారణకు కృషి చేస్తున్నట్లు డిప్యూటీ పారా మెడికల్ అధికారి ఎం.ఎల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్పర్శ లెప్ర సీపై అవగాహన కల్పించారు. వేణుమాధవ్, ఏఎస్ ఎం నసీమా, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రైసైకిల్ పంపిణీ

డోర్నకల్: మండలంలోని అమ్మపాలెం గ్రామంలో దివ్యాంగుడికి ఖమ్మం సైవా భారతి స్వచ్ఛంద సం స్థ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన దివ్యాంగుడికి పుల్లయ్యకు ట్రైసైకిల్ పంపిణీ చేశారు. కార్యక్రమం లో సర్పంచ్ రాంబాయి, సేవా భారత్ సంస్థ విభాగ్ అధ్యక్షుడు నారాయణరావు పాల్గొన్నారు.

వాట్సాప్ పోస్టుపై క్షమాపణ

కేసముద్రం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను కించపరిచే విధంగా పొరపాటున తాను వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేశానని, ఇందుకుగాను తనను క్షమించ మని మండలంలోని దన్నసరి గ్రామానికి చెందిన వేం సుధాకర్‌రెడ్డి బహిరంగంగా కోరినట్లు, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మందుల కృష్ణమూర్తి, మండల కన్వీనర్ పోలెపాక నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సంతాపం

డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడకు చెం దిన రైతు కూలీ సంఘం మాజీ మండల అధ్య క్షుడు మందపల్లి బసవయ్య సోమవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు నున్నా నాగేశ్వర్‌రావు, మండల నాయకులు శ్రీనివాస్, మల్లేశం, న్యూడె మోక్రసీ నాయకులు సత్యనారాయణ, సర్పంచ్ నున్నా జయలక్ష్మిజగన్ నివాళులర్పించారు.

'మన ఊరు-మన బడి' పనుల పరిశీలన



నెల్లికుదురు: ప్రభుత్వ పాఠశా లలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న మన ఊరు-మన బడి కార్యక్రమం లో చేపడుతున్న పాఠశాలల మరమ్మతు పనులను వేగవం తం చేయాలని మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ నిర్వాహకులను ఆదేశించారు. మండల కేం ద్రంలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంపీడీఓ శేషాద్రితో కలిసి సం దర్శించి పరిశీలించారు. పనుల్లో పర్యవేక్షణ లోపం కనిపిస్తుందని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఈ రాజేంద్ర, ఏఈ అలి, ఎంపీఓ పార్థసారథి, సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ మానేందర్ పాల్గొన్నారు.